నటుడు విజయ్ దేవరకొండపై ఫిర్యాదు..

కీసర, మే 3:ఆదివాసులను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయదేవరకొండపై కీసర పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు నమోదయ్యింది.సూర్య నటించిన 'రోర్రో' ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొన్న విజయ్ దేవరకొండ ఉగ్రవాదుల ప్రవర్తనకు చదువు లేకపోవడం, ఆదివాసుల మాదిరిగా ఉండటమే కారణమన్నట్లు వ్యాఖ్యానించారని.. ఈ మాటలు ఆదివాసి సమాజాన్ని తీవ్రంగా బాధించాయని, ఇది మానసికంగా అవమానించడమేనని ఎన్‌బీఎంఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది రవి రాజ్‌రాథోడ్, మురళీనాయక్ కీసర సీఐ శ్రీనివాస్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవరకొండపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మురళీనాయక్, ఎరుకల సుశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి-2 (SARB-II), ఇం.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్యా థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020, ఫోన్ నెం.040-23461610, ఇమెయిల్: sbi.20945@sbi.co.in

అనుబంధం- IV A [రూల్ 8(6) నిబంధన చూడండి] స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/తాకట్టు పెట్టబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **M/s బారసియా ఎంటర్‌ప్రైజెస్ యజమాని-స్వర్గీయ రమేష్ బారసియా మరియు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు న్యాయవారసులు 1) శ్రీమతి రాధా బారసియా, 2) శ్రీ కనిష్క్ బారసియా, 3) శ్రీ లోకేష్ బారసియా, 4) శ్రీమతి శ్వేతా బారసియా మరియు 5) శ్రీమతి అర్తి బారసియా** వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి **రూ. 65.03 లక్షలు+** భవిష్యత్ వడ్డీ, యాక్యువల్ బేసిస్‌పై వ్యయాలు + లీగల్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **02 జూలై 2025**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

బయానా మరియు కెవైసి డాక్యుమెంట్ల దాఖలుకు చివరి తేదీ మరియు సమయం: 02 జూలై 2025న 15.00 గం.వరకు.
ఇ-వేలం తేదీ: 02 జూలై 2025

వివరణ	ప్రారంభ తేదీ మరియు సమయం	ముగింపు తేదీ మరియు సమయం
వేలం అమ్మకం క్రింద షెడ్యూల్ ఆస్తుల తనిఖీ	07-05-2025 11:00 గంటలు	30-06-2025 18:00 గంటలు
బయానా డిపాజిట్	07-05-2025 11:00 గంటలు	02-07-2025 15:00 గంటలు
వేలం వివరాలు/ సమయం	02-07-2025 11:00 గంటలు	02-07-2025 15:30 గంటలు

టైమ్ ఎక్స్‌టెన్షన్‌లో పెంపుదల మొత్తం: రూ. 10000/- (చివరి 10 నిమిషాలలో చెల్లుబాటుగు బిడ్ వేసినప్పుడు 10 నిమిషాలు సమయం పొడిగించబడును)

1.	రుణగ్రహీత పేరు: M/s బారసియా ఎంటర్‌ప్రైజెస్	రిజర్వు ధర	బయానా
	ఆస్తి/అసెట్స్ షెడ్యూల్: ఇన్‌సైడ్ దివాన్ దేవ్‌డి, ఓల్డ్ సిటి, హైదరాబాద్, తెలంగాణ-500002 వద్ద గల, 118.66 చ.గజాలలో 59.33 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, గ్రౌండ్ ఫ్లోర్‌పై కామన్ ఏరియాలు మరియు మెట్లతో సహా, మొత్తం బిల్టప్ ఏరియా (1152 చ.అ.+ 1152 చ.అ.)తో 2304 చ.అ. విస్తీర్ణం, కమర్షియల్ షాపులు మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు, నెం.లు 22-7-266/ఎ, 22-7-266/సి (నెం.22-7-253 నుండి 264 కలిగిన ఆస్తి పాత పోర్షన్) కలిగిన సెక్యూరిటి ఆస్తి, **సరిహద్దులు: ఉత్తరం:** సిటి ప్లాజా, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** డోనీకి చెందిన ఆస్తి.	రూ. 98,00,000/-	రూ. 9,80,000/-
		బిడ్ పెంపుదల మొత్తం	రూ. 10,000/-

తెలిసిన రుణభారాలు, ఏవైనా	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఈ లోన్ మినహా ఎలాంటి తెలిసిన రుణభారాలు లేవు
ఏదేని సెక్యూరిటైజేషన్ అప్లికేషన్, కోర్టులు/డిఆర్‌టి/డిఆర్‌ఎటి/హైకోర్టు/ సుప్రీమ్ కోర్టు మొ.తో దాఖలు చేయబడినవి/ పెండింగ్‌లో ఉన్నవి, సంక్షిప్త వివరాలు	DRT, హైదరాబాద్ ద్వారా డీఫాల్ట్ కొరకు డిస్మిస్ చేయబడినవి. ప్రస్తుతం ఎటువంటి పెండింగ్ కేసులు లేవు.

ఆస్తి వివరాలకు సంప్రదించండి: శ్రీ జెపల్ రామారావు, అధీకృత అధికారి, మొబైల్ నెం. 8106569074. సదరు ఆస్తి ప్రస్తుతం కమర్షియల్ షాప్‌గా వినియోగించడమైనది మరియు మిశ్రమ ప్రయోజనం కొరకు నివాసానికి కూడా వినియోగించవచ్చును, అధీకృత అధికారిచే అమ్మకం నిర్ధారణ మరియు సేల్ సర్టిఫికేట్ జారీ తర్వాత ఆక్యుపై చేసుకోవచ్చును.

02 మే 2025 నాటికి మొత్తం బకాయి: రూ.65.03 లక్షలు, ప్రస్తుత మరియు భవిష్యత్, యాక్యువల్ బేసిస్‌పై లీగల్ వ్యయాలు మరియు ఇతర అనుషంగిక ఖర్చులతో సహా అన్ని లోన్ అకౌంట్స్ ముగింపు వరకు భవిష్యత్ వడ్డీతో.

అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి ఏవేని స్పష్టీకరణలు మరియు తదుపరి వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ శాఖ -II, హైదరాబాద్, ఇం.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్యా థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020, తెలంగాణ రాష్ట్రం.** అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్: **https://baanknet.com** లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు BAANKNET: **https://baanknet.com** లో వేలం తేదీలో కనీసం మూడు రోజుల ముందు నిరర్థక ఆస్తి (NPA) విక్రయించుటకు ఇండియన్ బ్యాంకులకు ఇవేలం పోర్టల్‌లో పాల్గొనుటకు కెవైసీ దాఖలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవల్సిందిగా సూచించడమైనది.

తేది: 03 మే 2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-2, హైదరాబాద్

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- నైపుణ్యం ఉన్న వారికే ఉపాధి అవకాశాలు
- జేపీ మోర్గాన్ కంపెనీ ఉపాధ్యక్షుడు మారియో డేవిడ్
- కేఎల్‌హెచ్ యూనివర్సిటీలో ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్



మీడియాతో మాట్లాడుతున్న జేపీ మోర్గాన్ కంపెనీ ఉపాధ్యక్షుడు మారియో డేవిడ్

మొయినాబాద్, మే3: మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూనే విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జేపీ మోర్గాన్ కంపెనీ ఉపాధ్యక్షుడు మారియో డేవిడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలో గల కేఎల్ హైదరాబాద్ యూనివర్సిటీలో శనివారం రాత్రి ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్‌లో ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ఆయా కంపెనీల ప్రతినిధులు ప్రశంసాపత్రాలను, మెడల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న విప్లవాత్మక మార్పులను పసిగడుతూ సంపూర్ణ నైపుణ్యాన్ని పెంచుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు. సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకుంటే విద్యార్థులకు ఉజ్వల భవిషత్ ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో అనేక సవాళ్లు ఎదురవుతాయని వాటిపై నిరంతరం పరిశోధనలు చేస్తూ సవాళ్లను అధిగమించడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీలు తమ పరిధిని విస్తరిస్తున్నాయని . భవిషత్ కోసం ఇంజినీరింగ్ విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లే విద్యార్థులకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందన్నారు.

పారిశ్రామిక అనుబంధ శిక్షణలు : డైరెక్టర్ ఆకెళ్ల రామకృష్ణ

కేఎల్ హెచ్ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పారిశ్రామిక అనుబంధ శిక్షణలు ఇచ్చి వారిని ఎంతో నైపుణ్యం గల విద్యార్థులుగా తయారు చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నామని కేఎల్‌హెచ్ యూనివర్సిటీ డైరెక్టర్ ఆకెళ్ల రామకృష్ణ అన్నారు. విద్యార్థుల్లో అనేక రకాలైన నైపుణ్యాలను పెంచడంలో యూనివర్సిటీ ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేలా విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. కేఎల్ విద్యా సంస్థలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం కింద ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని , తద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ వారిని అత్యుత్తమ ప్యాకేజీలు పొందేలా ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు అద్భుత ప్యాకేజీలు: యూనివర్సిటీ వీసీ డాక్టర్ సారధివర్మ

కేఎల్‌హెచ్ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం రావడంతో పాటు అద్భుతమైన ప్యాకేజీలు లభిస్తున్నాయని కేఎల్ హైదరాబాద్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ అన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన ఓ విద్యార్థికి ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలో ఉద్యోగ అవకాశం రావడంతో పాటు ఏడాదికి రూ. 75 లక్షల ప్యాకేజీ రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. రూ.20 లక్షల నుంచి రూ. 50 లక్షల రూపాయల లోపు వార్షిక ప్యాకేజీలతో సూపర్ డ్రీమ్, డ్రీమ్ కంపెనీలలో తమ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ పొందారని చెప్పారు. ఈ ఏడాది జర్మనీ, జపాన్, సింగాపూర్, దుబాయ్, మలేషియా వంటి దేశాల్లో అంతర్జాతీయ ప్లేస్‌మెంట్స్ దర్కించుకోవడం జరిగిందని తెలిపారు. కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు తమ 3వ సంవత్సరంలోనే జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఇంటర్నషిప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది 5 వందలకు పైగా కంపెనీలు యూనివర్సిటీకి వచ్చి విద్యార్థులకు ఇంటర్వ్యూలు చేశారని తెలిపారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మారియో డేవిడ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552. NT-336465

★శ్రీ మారుతి ఓల్డ్ ఏజ్ హోమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోలు దగ్గరలో వనస్థలి హిల్స్, జట్టి అన్నారం నందు ప్రశాంతమైన, కాలుష్య రహితమైన వాతావరణంలో శ్రీ మారుతి వృద్ధాశ్రమం ప్రారంభించబడినది. ప్రతి ఆశ్రమవాసికి 1BHK వసతితో రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజన సౌకర్యంతో ఇంటి వాతావరణం కల్పించనైనది. కావలసినవారు ఈ క్రింది వారిని సంప్రదించగలరు: మద్ది శివారెడ్డి, ప్రెసిడెంట్: 9440128503, మందాడి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ: 9393930401, గూడూరు నరేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ: 9246549994. NT-343001

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578. NT-325311

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927. NT-330890

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Approved విల్లా ప్లాట్లలో నెలకు 12,000/- రూపాయల EMI కట్టి, 50 నెలల్లో ప్లాట్‌ను మీ సొంతం చేసుకోండి... Ph: 6304274859. NT-325315

PLOT FOR SALE

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683. NT-330891

★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826. NT-336365

★100% Bank Loan Available, Zero Down Payment: HMDA Final approval 40 Feet Bus Route Road Facing Layout Commercial 1275 Sq.yards Plot for Sale @ Rs. 12,000/- per Sq.yard @ Shadnager, Near Microsoft Data Centre. Contact: 9908616936. NT-00511

★Fully Furnished Container Cottages 121 Sq.Yds., Rs. 12 lcs. L.R.S. Paid, HMDA B.T.Road, ECIL to 40 Kms. 9390947939. NT-329149

FOR RENT

★Commercial Space for Rent: 1600 Sft., Semi-Furnished with Parking @ KPHB Road 1, above Dominos. 8885774274. NT-9529

LEASE / SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295. NT-336482

LEASE / RENT

★అత్తాపూర్ ప్రాంతంలో పెట్రోల్ బంక్ కోసం 40 నుండి 100 అడుగుల మెయిన్ రోడ్‌కు 90 అడుగుల రోడ్ ఫేసింగ్‌తో 1000 చ.గజాల స్థలం కావలెను. Ph: 9000411234. NT-336443

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

HOME CARE SERVICE

★ఈశ్వర్ హోమ్ కేర్ సర్వీసెస్: 24 గం॥ వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి M/F వర్కర్స్‌ని మీ ఇంటికి పంపగలము. Ph: 8121024199, 9704723300. NT-330874

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468. NT-336491-All

WANTED

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

WANTED

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777. NT-325308

★VSSA NGOలో పని చేయుటకు కౌన్సిలర్స్ MA సోషియాలజీ/MSW/GNM 17200 & ఫీల్డ్ స్టాఫ్ టెన్త్ పాస్/ఫెయిల్ 12000 Male & Female కావలెను. Ph: 8978979782, 7569586509, vssahyd@gmail.com NT-330889

★గార్డెన్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 20 వేలు, Qly: ఇంటర్-డిగ్రీ, ఫ్రీ భోజనం+వసతి కలదు. డ్రీమ్ వ్యాలీ రిసార్ట్, బాకారం, చిలుకూరు బాలాజీ టెంపుల్, Hyd. (Send CV వాట్సాప్). 9000609609. NT-336440

★Required Watchman Couple for Home at Nanal Nagar, Khader Bagh, Tolichowki & Site Supervisor for Site at Shamshabad. 7893758504, 7893758504. NT-342910

★Req. Marketing Persons M/F Age No Bar Sell Container Cottages HMDA. Comm + Bike. 9390947939. NT-329148

CHANGE OF NAME

★I, THUMMALAPALLY SAI VIKRAM REDDY, H.No. 4-3-283/P-21, Sri Sai Colony, Phase-1, Hayathnagar, RR Dist., T.S. My Minor Daughter THUMMALAPALLY HAMSIKA REDDY. But, Date of Birth Certificate Records mentioned as T.HAMSIKA REDDY and correct Name is THUMMALAPALLY HAMSIKA REDDY. NT-343003

★I, MOHIT KUMAR JAIN, S/o. Kirti Kumar Jain, R/o. 3-5-142/G, 3-5-121/E/7, Eden Garden, Ramkote, King Koti, Hyderabad-500 001, T.G., have Changed My Name from MOHIT KUMAR JAIN (Old Name) to MOHIT JAIN (New Name). NT-Ramulu

★I, KOLLI DEVANATH SRIKANTH CHOWDARY (Old Name), R/o. P.No. 16, Janapriya Cly., Saroor Nagar, Chintalakunta, L.B. Nagar RCK - R.R. Dist., TS-500 074. Hence, I have Changed My Name to KOLLI DEVANATH SRIKANTH (New Name), S/o. Kolli Seetha Ramanjaneyulu. NT-342909

★I, ADABOINA RAVINDER, S/o. Adaboina Linga Reddy, R/o. Plot No. 698, Flat No. 501, Akshara Dharani Homes, Road No. 24, Padmanagar Phase-2, Chintal, Hyderabad-500 054, Telangana. Changed My Name as ADABOINA RAVINDER REDDY. NT-336364

★I, NALLABALLE VENKATA MURALIDHARA RAO, S/o. Nallaballe Venkateswarlu Subbaiah, R/o. H.No. 1-2-597/28, Flat No. 201, GVS Towers, Opp. Indira Park, Domalguda, Himayatnagar, Hyd-500 029, have Changed My Name As "NALLABALLE VENKATA MURALIDHAR RAO" for future purpose. NT-329147

CHANGE OF NAME

★I, UPPU ALAKYA, D/o Ghaneshwar, R/o. 1-63, (V) Balajaguda, (M) Abdullapurmet, Ranga Reddy Dist., T.G. Shall henceforth be known as UPPU ANU SRI, D/o. Uppu Gnaneshwar. NT-343005

★I, BIPASHA ROY, W/o. Archisman Banerjee, R/o. Flat 202, Lalitha Nilayam, Sy.No. 130/P, Manikonda, Rangareddy Dist-500 089, Telangana, have Changed My Name to BIPASHA ROY BANERJEE. NT-42809

★I, NADUPALLI VENKATA KRISHNA, S/o. Nadupally Gopal Rao, R/o. 12-11-1450, Boudhanagar, Warasiguda, Hyderabad-500 061. Changed My Name for all purpose from NADUPALLY VENKATA KRISHNA to NADUPALLI VENKATA KRISHNA, S/o Nadupally Gopal Rao. NT-4569

LOST

★K.KASTHURI, W/o. K.Satyanarayana, R/o. Janapriya Abodes, Flat No. 139, Block No. IV, Musheerabad, Hyd-20, Telangana. Lost My Original Sale Deed Document No. 942/2017 SRO Chikkadapally, while shifting House. If found, please Cont: 9063168534. NT-329150

★I, SWARNALATHA KADAMBARI, W/o. Srinivas Kadambari, R/o. H.No. 62/P, New Maruthi Nagar, Road No. 2, Kothapet, Hyderabad, T.G. I have Lost My Original Passport No. S0721226 at Kothapet Raithu Bazar, Hyderabad. If anybody found, please Contact: 9505005884. NT-343002

★I, SRINIVAS KADAMBARI, W/o. Suryanarayana Murthy, R/o. H.No. 62/P, New Maruthi Nagar, Road No. 2, Kothapet, Hyderabad, T.G. I have Lost My Original Passport No. S1581456 at Kothapet Raithu Bazar, Hyderabad. If anybody found, please Contact: 9505005884. NT-343002

★I, TAKKILAPATI RAVINDRANATH TAGORE, S/o. T.Ramanjula Naidu, R/o. Villa No. 17, Sahiti Kanva Kuteer Villas, Kundan Nagar Colony, Puppalaguda, Manikonda, Gandipet (M), Hyderabad, T.G. I have Lost My Sale Deed Document No. 2926/2002, SRO Hyderabad, while travelling from Manikonda to Narsingi. If anybody found, please Contact: 9701397979. NT-343006

పేరు మార్పు

★ఆర్.బిచ్యా, తండ్రి: రథియావత్ సంగ్యా, నివాసం: 11-53, దీన్‌దయాల్ నగర్, జిల్లెలగూడ (గ్రా), బాలాపూర్ (మం), రంగారెడ్డి (జి), తెలంగాణ-500 097 అను నేను నా పేరును ఇకపై రత్లావత్ బిచ్యా నాయక్, తండ్రి: రథియావత్ సంగ్యా గా మార్చుకుంటున్నాను. NT-000000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

బాలుడితో లైంగిక చర్యలు

యువతి అరెస్ట్

బంజారాహిల్స్,మే 3: బాలుడిని ముగ్గులోకి దించి లైంగిక చర్యలకు పాల్పడిన యువతిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న ఓ మహిళా బంగ్లాలో పనిచేస్తుంటుంది. ఆమె కొడుకు పదో తరగతి పూర్తిచేశాడు. కాగా మహిళతో పాటు పనిచేసే యువతి కూడా పక్కనే క్వార్టర్‌లో ఉంటోంది. కాగా పక్కింట్లో ఉంటున్న యువతి కొంతకాలంగా బాలుడిని లోబర్చుకుని లైంగిక చర్యలకు పాల్పడుతుంది. ఈ వ్యవహారాన్ని తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు కొడుకును గట్టిగా నిలదీయగా తాను గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి తనతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే తప్పుడు ఫిర్యాదులు చేస్తానంటూ బెదిరించిందంటూ చెప్పాడు. తనతో ఉండకపోతే మీ అమ్మ ఉద్యోగం తీయించేస్తానంటూ ఆమె బాలుడితో లైంగిక సంబంధం కొనసాగిస్తోంది. బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో యువతిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కాచిగూడ చోరీ కేసులో నోటీసులు జారీ

సిటీబ్యూరో, మే 3(నమస్తే తెలంగాణ): కాచిగూడలో గత నెల 21న భారీ చోరీకి పాల్పడ్డారంటూ నిందితుల ఫొటోలను హైదరాబాద్ పోలీసులు శనివారం మీడియాకు విడుదల చేశారు. నేపాల్‌కు చెందిన లోకేంద్రబహదూర్‌షాహి, అర్పిత, దీపేందర్ అలియాస్ గజేందర్, చతుర్భుజ్ అలియాస్ ఆర్యన్‌లపై లుకవుట్ నోటీసులు జారీ చేశారు. వీరంతా నేపాల్ దేశానికి చెందినవారని, చోరీ జరిగిన తర్వాత వారు మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి దేశం వదిలి వెళ్లిపోయినట్లుగా పోలీసులు చెప్పారు. వీరికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు సూచించారు.

సెలవు దినాల్లో ఏటీఎంలో చోరీ

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ రమేశ్, సీఐ నాగరాజు

బొల్లారం, మే 3: బ్యాంకులకు సెలవు రోజును ఎంచుకుని భద్రతా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.70 వేల నగదు తో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ రమేశ్ తెలిపారు. యూపీకి చెందిన అతిక్ అహ్మద్, మహమ్మద్ డానిష్ ఓలాలో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. యూపీకి చెందిన వీరు ముంబైలో నివాసం ఉంటున్నట్లు ముంబైలోనే ఈ తరహా దొంగతనాలకు ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. గత నెల 27 న ఉదయ 7 గంటల సమయంలో ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద ఉన్న ఏటీఎంలో నగదు విత్ డ్రా కోసం వచ్చే వినియోగదారులను తప్పుదోవ పట్టించి నగదును అపహరించినట్లు తెలిపారు. ఏటీఎం లలో నగద విత్ డ్రా చేసే సమయంలో డిస్పెన్సర్ కు టేపు అతికించి డబ్బులు రాకుండా ఇరుక్కుపోయేలా చేసినట్లు పేర్కొన్నారు. వినియోగదారులు అక్కడి నుంచి వెళ్లిన వెంటనే టేపును తొలగించి డబ్బులు తీసుకున్నట్లు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించినట్లు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్యాంకు అధికారులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా